# ఆటలో గెలుపిల్ల

– సూరంపూడి భాస్కర్రావు

ఒకసారి సీత వాళ్ళ మేనత్తగారింటికి ఆకీడు వెళ్ళి అక్కడ పద్యాల పందెం అని ఏదో ఆట నేర్చుకుని వచ్చింది. వచ్చిననాడే సుశీలని రాజ్యాన్ని సుందరిని వేధించుకు తినడం మొదలుపెట్టింది. ఆ వేళ సాయంకాలం తుమ్మెండ ఆడడం పూర్తి అయినాక, ఒక పక్కన చందమామ తొంగి చూస్తూంటే, నడవలో కూర్చుని కాసిని అటుకులు ఒళ్లో పోసుకుని మధ్య మధ్య నములుతూ ఆట మొదలుపెట్టారు.

సుశీల మొదట అందరికీ ఆట చెప్పింది. ఎవరో ఒకళ్లు మొదలుపెట్టి ఒక పద్యం చదువుతారు. ఆ పద్యంలో ఉండే ఆఖరి అక్షరాన్నందుకుని ఆ గుణింతంలోని అక్షరంతో మళ్ళీ ఇంకో పద్యాన్ని మొదలుపెట్టి చదవాలి. పక్కవాళ్లు మళ్లీ అలాగే చదవాలి ఎవరు పద్యం చదవలేకపోతే వాళ్ళు ఓడిపోతారు. ఇంకో విశేషం ఏమంటే 'ణ'కు బదులుగా 'న', 'ళ'కు బదులు 'ల', 'శ ష స'లలో దేనికైన వాటిలోదే మరోటి ఉపయోగించి పద్యం చెప్పవచ్చు. ఇవన్నీ చెప్పడం పూర్తయాక ఆటకి ఉపక్రమించారు.

సీత, సుశీల, జానకి, సుందరి, రాజ్యం వరసగా సున్నాలా కూర్చున్నారు. జానకిని మొదలు పెట్టమన్నారు. మొదలుపెట్టేవాళ్లకు బలే లాభం. సుఖంగా తడుముకోకుండా తన కిష్టమైన పద్యం చెప్పవచ్చు. సరే 'శ్రీరుక్మిణీశ కేశవ'తో మొదలుపెట్టింది జానకి. 'కృష్ణా' అని జానకి పూర్తిచెయ్యగానే, సుందరి "నల్లనివాడు పద్మ నయనంబులవాడు" అని సంగీతంతో అప్పచెప్పింది. రాజ్యం కూడా తొణకకుండా "రంగ దరాతిభంగ ఖగరాజ తురంగ" అని మొదలుపెట్టి 'దాశరథీ కరుణాపయోనిధీ' అని పూర్తిచేసింది. సీత "ధరసింహాసనమై...వర్ధిల్లు నారాయణా" అని ఏకరుపెట్టింద ఒక్క గుక్కలో.

సుశీలకి 'నల్లనివాడు' జ్ఞాపకం వచ్చిందిగాని, చదివిన పద్యం మళ్లీ చదవకూడదుగా! అందు చేత కొంచెం ఆలస్యమైంది. ఆలస్యమైన కొద్దీ తొందరెక్కువైంది. జ్ఞాపకం వస్తే చాలు చదివేద్దామనుకుంటూ "నభమందాడెడు మీన కర్కటములన్ బట్టెన్ సురల్ మ్రాన్పడన్" అని చదివింది. గజేంద్రమోక్షం కంఠస్థంచేసిన సీత "అదేమిటీ ఆఖరి బంతి మొదలెట్టావు?" అనేసరికి అంతా గొల్లుమన్నారు. పాపం నాయకురాలు సుశీల ఓడిపోయినట్లు ఒప్పుకుంది. మళ్ళీ వరస మొదలెట్టేసరికి పద్యాలకోసం తన్నుకోటం ఎక్కువైంది. వరస తిరిగి, రాజ్యం చెప్పడం మొదలెట్టి 'హరియించుమనుంము మునిగణార్చిత పదుడై' అని వాళ్ల నాన్నగారి దగ్గిర నేర్చుకున్న పద్యమేదో చెప్పింది. సీత కొంచెం ఆలోచనలో పడింది. 'డ డి డూ డే' అని గొణుగుతూ పద్యంకోసం వెతికి ఇంక ఏమైనాసరే అని 'డప్పుచేత బట్టి ఢమఢమ మ్రోగించి' అని మొదలెట్టింది ఆశుధారలో. అసలు ఛందస్సు ఏమిటో తెలియందే ఆశుధార నడుస్తుందా? కనీసం ఒక్క బంతైనా సక్రమంగా నడిచినందుకు సంతోషించాలి. సీతకి పద్యం వరస

---

## పిల్లల పుస్తకాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉగ్గుపాలు [గేయాలు] | ... | రు. | 1 | 0 | 0 |
| పాపాయి పాటలు | ... | ,, | 0 | 8 | 0 |
| టాల్‌స్టాయ్ పిల్లల కథలు. | | ,, | 1 | 8 | 0 |
| ఇంద్రజాలం | ... | ,, | 0 | 8 | 0 |
| మా అత్తయ్య | ... | ,, | 0 | 8 | 0 |
| చదువుకున్న పిల్ల | ... | ,, | 0 | 12 | 0 |
| బాల నాటికలు | ... | ,, | 1 | 0 | 0 |
| వాసు చదువు | ... | ,, | 0 | 10 | 0 |
| బడిపిల్లలు | ... | ,, | 2 | 0 | 0 |

ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ.

# ★ ఆటలో తేలుపిల్ల ★

బాగా పంటబట్టింది. అందుచేత ఋజాయించాలనో ఏమిటో 'డడ్డడాడ డాడ డడ్డడాడ' అని నడిపించింది వేమనపద్యం ధోరణిలో. మొదటిబంతి చెప్పినప్పుడు "గట్టెక్కి పోయాం" అనుకుంది సీత. కాని రెండోబంతి చదవగానే సీత ఓడిపోయిందని తేల్చారు. సీత ఒప్పుకోదల్చుకోలేదు 'అలాగే ఉంటుంది పద్యం' అని మొండి వాదానికి దిగింది. పైగా ఇలాంటి పద్యాలింకా చదువుతాను చూడు అని" ధాండడ ధాండ ధాండనిన దంబు లజాండడుునిండ" పద్యం చదివింది. ఇంతలో -

"ఉండండర్రా!" అని కేకపెట్టి 'కోడి కోడి కోడి' అనడం ప్రారంభించింది సుందరి. అంతా సుందరి వంక చూశారు. సుందరి గడపకేసి చూస్తోంది. గడపమూలని తేలు పిల్ల నక్కింది. వెంటనే అంతా లేచిపోయారు. అది ఒక్క తేలు పిల్ల. వీళ్ళు అయిదుగురు ఉన్నారు. అయినా కొట్టటానికిమాత్రం ధైర్యంలేదు.

సీత "రాజా రాజా చెప్పవ్రటా" అని కేకపెట్టింది. నేను తేలు కుట్టిందేమో అనే అనుకున్నాను. నే నింకా వస్తూఉండగానే 'ఎఱ్ఱగా సన్నగా ముద్దుగా ఉంది. ఎంత బాగుందో' అంటోంది రాజ్యం. 'అయితేం తేలును చంపకుండా వదిలిపెడతామా ఏమిటి?' అని చెప్పలేసి చంపబోతున్నాను. ఇంతలోనే 'రాజా రాజా రాజా' అని అదమాయించింది జానకి, కింది వడ్డమంలోంచి పై వడ్డమందాకా స్వరం హెచ్చించుతూను.

'ఏమిటి?' అన్నాను కోపం నటిస్తూను. నా కోపాన్ని ఏమాత్రం లక్ష్యపెట్టకుండానే "నా యెదురుగా చంపకు బాబూ. నాకు భయం. అసహ్యం కూడాను. తూ-ఆక్."అని కాంక్షించుకుంది. అంత చూడలేకపోతే వెళ్ళిపోకూడదూ! అబ్బే, తనక్కడే ఉంటుందిగాని తన యెదురుగా దాన్ని చంపకూడదు. ఎల్లాగ? అవతలికి వెళ్ళమన్నాను. వెళ్ళలేదు. అసహ్యం చుకుంటూ నేను చూస్తూనుంచుని 'అయ్యో పాపం' అంటూ నేను పరమక్రూరుణ్ణని నిరూపించాలి కాబోలు.

ఈలోగా సుందరి వేరే ఆజ్ఞపెట్టింది. "రాజా దాన్ని చంపద్దుగాని, దాని కొండేనికి దారం కడుదూ. కాసేపు వాళ్ళందరినీ ఆడిద్దాం," అంది.

"ఓహోహో! నాకు తేలు కుట్టించేట్టున్నారే మీ తంతు చూస్తే" అన్నాను విసుగ్గా వాళ్లతో వేగలేక. వాళ్లు ఎంత దేవాంతకులోగాని నాచేత ఇష్టమైన పనల్లా చేయించుకుంటున్నారు.

"కాదు. కాదు. నేనేం, కోడి కోడి అంటూ ఉంటాను. అదింక కదల్లేదుగా! అప్పుడేం, మెల్లిగా దారం ముడిపెట్టి దాని కొండికి తగిలించి బిగించేయి. ఏం." అంది సీత చిలిపిగా, ఉత్సాహంగా.

ఏమైనానరే అని ఒప్పుకుని దారం ముక్క తేవటానికి వెళ్లాను. సీత "కోడి కోడి" అని మెల్లిగా అంటూవుంది. నేను తిరిగివచ్చేసరికి ఊరదిరేలా కేకపెట్టేస్తోంది. తీరా చూస్తే ఏముంది? తేలూ లేదు కోడీ లేదు." మహా బాగా చేశారు. ఇంత కోడిమంత్రం ఊరికేపోయిందే." అన్నాను.

"ఏమో మరి. ఎంత గట్టిగా అన్నాగాని అది ఆగలేదు" అంది సీత బిక్కమొగంపెట్టి, పెద్ద నేరం చేసినట్లు.


రవి టాయ్‌లెట్స్ వారి దీపావళి అభివందనములు
రవి టాయ్‌లెట్స్ - అందముకు, వర్చస్సుకు




రవి గ్లిసరిన్ సోప్:- అన్ని కాలములలో, ముఖ్యముగా వేసవి కాలములలో వాడదగినది. శరీరమును మృదువుగను, కాంతిగను ఉంచును.

రవి వెజిటబుల్ హేరాయిల్: శిరోజములను విస్తారముగా పెంపొందించును. దాని చక్కని సున్నితమైన సువాసన అందరికి ఆనందము కలుగచేయును.

రవి స్నో:-ముఖవర్చస్సును కాపాడి, విలాసమును పెంపొందించును.

సోల్ఏజెంట్లు: ది న్యూస్టార్ & కో.,
10, వైద్యనాథ మొదలి వీధి, తండియార్పేట, మద్రాసు-21

కోడి కోడి అనగానే ఆ ధ్వనికి బెదిరి కొంచెంసేపు మొదట ఆగుతుంది తేలు. తరువాత ఈ చప్పుడు ఇంతేకదా, అని తనదారిని తను పోతుంది. ఇంతకీ ఆవేళ తేలుపిల్ల కనపడేసరికి ఆట మూటకట్టేశారు. తన యెదురుగుండా చంపకూడదని అంతుపెట్టిన జానకి రాత్రి గంట సేపటిదాకా పక్కమీద దొర్లుతూ ఎక్కడ తేలుపిల్ల వస్తుందో అని హడలిపోతూ చదువు సున్నా చుట్టింది. ★


"అట్టి మనోహరమైన,
నిలవుండే సువాసన!"

అని జమున
చెప్పుచున్నది




"లక్స్ టాయ్‌లెట్ సబ్బులోని క్రొత్త పుష్ప-పరిమళము నాకు చాల యిష్టము"

ప్రపంచంలోని సొగసైన వనితలు చేయుచున్నట్లు చేయండి—శుద్ధమైన, తెల్లని లక్స్ టాయ్‌లెట్ సబ్బును మీ ప్రతిదిన సౌందర్యమునిచ్చు సాధనలో వొక భాగముగా యేర్పర్చుకోండి. దానియొక్క మెత్తని, పరిమళమైన నురగ మీ చర్మమును శుభ్రముగాను, మృదువుగాను మరియు మనోహరంగాను వుండునట్లుచేయును—మీ సౌందర్యమును వృద్ధిపరచును.

మీ శరీరమంతటి సౌందర్యము కొరకు పెద్ద సైజును ఉపయోగించండి.




సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

(LTS. 452-X52 TL)

భారతదేశంలో తయారుచేయబడినది!